# బందోబస్తే మరిచి.. బలిని ప్రోత్సహించి..

- జంతుబలిని జరిపించిన నర్సంపేట సీఐ
- అడ్డుకోవాల్సిన అధికారే అండగా ఉన్నాడు..
- అంతటా జరిగే దాంట్లో అత్యుత్సాహం ప్రదర్శించారు..
- మాంసం తినాలి కానీ.. బొక్కలు మెడలో వేసుకోకూడదు..

నర్సంపేట క్రైం,అక్టోబర్ 3(ఆంధ్రప్రభ) : విజయదశమి వేడుకలు అంతట ఘనంగా నిర్వహించారు. విజయ దశమి పండుగ గాంధీ జయంతి ఒకేరోజు రావడంతో జిల్లా అధికారులు జంతువుల బలిని అధికారికంగా నిర్మూలించాలని మాంసం అమ్మే అన్ని వర్గాల వారికి నోటీసులు జారీ చేశారు. ఎవరైనా దీనిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని సూచన ప్రాయంగా సూచించారు. అయితే ఇది పాటించకపోతే చర్యలు తీసుకోవాల్సిన అధికారే దగ్గరుండి జంతువధను ప్రోత్సహించి ఇబ్బందుల పాలయ్యాడు. ఆయనే నర్సంపేట సీఐ లేతాకుల రఘుపతి రెడ్డి. విజయదశమి నాడు సాధారణంగా జంతువద చేయడం అనాది నుండి వస్తున్న ఆచారం అయితే గాంధీ జయంతి రోజు రావడం కారణంగా జంతువదను ప్రోత్సహించకూడదని, అదేవిధంగా మద్యాన్ని అమ్మకూడదని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు అధికారికంగా పాటించిన.. తెరవెనక జరిగే అంశాలు జరిగాయి. ఎక్కడా కూడా ఈ ఆదేశాలు పాటించిన దాఖలాలు లేవు, అంటే సదరు ఆదేశాలు కాగితాలకు పరిమితం అయ్యాయి.మాంసం తినాలి కానీ బొక్కలు మేడలో వేసుకోకూడదు అనే మోటు సామెత ను పెద్దలు వాడే వారు. అంటే కొన్ని పనులు చేసిన చెప్పుకోకూడదు అనే సందర్భాల్లో ఈ సామెతను వాడుతారు.



బలిచ్చే ప్రాంతంలో ఉన్న సీఐ

**అంతటా జరిగేదె కానీ అత్యుత్సాహం...!**

విజయదశమి వేడుకల్లో జంతువద చేయడం సహజ మే. ఆ వేడుకలను ఉత్సవ కమిటీలు వేడుకలు నిర్వహించేవారు సాధారణంగా ముందుండి చేస్తారు.. కానీ నర్సంపేట సీఐ ముందుండే ప్రయత్నం చేసి ఇబ్బం దుల పాలయ్యాడు ల్.ఇందుకు కారణం ఆయన ప్రద ర్శించిన అత్యుత్సాహమే.అంతటా జరిగే వేడుకల్లో పా ల్గొని అత్యుత్సాహం ప్రదర్శించి అబాసు పాలయ్యాడు.

**ఇదే పనితనం సాధారణంగా చూపించాలి**

విజయదశమి వేడుకల్లో సీఐ రఘుపతి రెడ్డి చూపించిన పనితనం సాధారణ పనితనంలో సైతం చూపించి ఆయన దగ్గరకు వచ్చే ఫిర్యాదుదారులను సరిగ్గా విచారించి చర్యలు తీసుకుంటే నర్సంపేటలో శాంతిభద్రతలు అదుపులో ఉండేవి కానీ అటువంటి చర్యలకు ఎప్పుడు ముందు పడ్డట్టుగానే ఆ విధంగా పనిచేసినట్లుగానే లేవు.

**సీపీ విచారణ...**

జంతు వదలో స్వయంగా పాల్గొన్న ఫోటోలు వీడియోలు సామాజిక మధ్యమాల్లో వైరల్ కావడం మూలంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ స్పందించారు. బందోబస్త్ కోసం వెళ్లిన సందర్భంగా ఇది జరిగినట్లు తెలిసినట్లు, విచారణ జరుపుతున్నట్లు ప్రకటించారు.

**మున్సిపల్ కమిషనర్ స్పందిస్తారా...?**

గాంధీ జయంతి నాడు చికెన్ మటన్ చాపల విక్రయ దారులకు మున్సిపల్ కమిషనర్ భాస్కర్ పేరిట నోటీసులు జారీ చేశారు. నోటీసుల సారాంశం షాపుల నుండి ఎటువంటి మాంసం విక్రయాలు చేయకూడదని అదే విధంగా ఇదే సమాచారాన్ని సైతం దుకాణ మరి యు హోటల్ యజమానులకు సైతం అందించారు. ఒకవేళ విక్రయాలు చేసిన, జంతువుల వద చేసిన చట్టరీత్య చర్యలు తీసుకుంటామని జారీ చేసిన నోటీసులో ఉంది.ఏకంగా పట్టణ సీఐ రఘుపతి రెడ్డి ముందుండి జంతువద నిర్వహించారు. ఈ నోటీసుల ప్రకారం ఆయన పైన మున్సిపాలిటీ నుండి చట్టరీత్యా చర్యలు తీసుకుంటారా లేక చర్చించి వదిలి పెడతారా అనేది మున్సిపల్ కమిషనర్ భాస్కర్ స్పందిస్తేనే తెలుస్తుంది.



నిందితుల అరెస్టు చూపుతున్న సీఐ సంతోష్

## 42 లీటర్ల గుడుంబా పట్టివేత

ఆత్మకూర్, అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ) : 42 లీటర్ల గుడుంబా అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఆత్మకూరు సీఐ ఆర్ సంతోష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన మూడు శారద భర్త పేరు పైడి, అదే గ్రామానికి చెందిన హలావత్ తిరుపతిలు అక్రమంగా తయారుచేసిన 42 లీటర్ల గుడుంబాను టీవీఎస్ ఎక్సెల్ టీఎస్ 24 డి 38 63 నెంబర్ గల బండి పైన ఆత్మకూరు మండల కేంద్రానికి తరలిస్తుండగా ఆత్మకూరు శివారులో పెట్రోలింగ్‌లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావు కానిస్టేబుల్ శ్రీనివాస్ కే శ్రీనివాస్ కానిస్టేబుల్ స్వాతిలు వాహనాన్ని అదుపులోకి తీసుకునే క్రమంలో పారిపోతున్న నిందితులను పట్టుకొని స్టేషన్‌కి తరలించినట్లు సిఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు గుడుంబా విలువ సుమారు 8400 ఉంటుందని సీఐ ఆర్ సంతోష్ తెలిపారు.

## భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

నెల్లికుదురు, అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ) : భర్త చేతిలో భార్య దారుణ హత్యకు గురైన ఘటన మండలం ఆలేరు గ్రామం లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. భర్త చీకటి నరేష్ కు భార్య స్వప్న (35)కు తరచూ గొడవలు జరుగుతుండడంతో క్షణికావేశంలో భర్త నరేష్ గొడ్డలితో స్వప్న మెడ భాగన వేటు వేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘ టన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతు రాలికి ఇద్దరు కుమారులు విక్రమ్ (14), పండు (10) ఉన్నారు.



మృతిచెందిన స్వప్న

## ద్విచక్ర వాహనం.. కారు ఢీ..

బచ్చన్నపేట, అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ) : జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామం లో కారు ద్విచక్ర వాహనం ఢీ కొట్టుకున్న సంఘటనలో ద్విచక్ర వాహనదారుడు ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాల య్యాయి. గ్రామస్తులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోచన్నపేట గ్రామంలో నారాయణపూర్ రోడ్డు క్రాస్ వద్ద టీఎస్ జీరో టు ఏ 2651 నెంబర్ గల కారు డ్రైవర్ బొచ్చు క్రాంతి కుమార్ తండ్రి రవీందర్ ఫిజియోథెరపీ డాక్టర్ ఆర్ వో కాశీబుగ్గ ఆలేరు నుండి బచ్చన్నపేటకు వస్తూ పోచన్నపేట గ్రా మంలో ప్రమాదం జరిగింది. టీఏస్ 02 ఈబీ 8220 నంబర్ గల టూవీలర్ నడుపు తున్న కందుల అర్జున్ (17) తండ్రి గోపి, కులం ఎస్సీ మాదిగ మృతి చెందారు. మరియు శ్రీపతి కృష్ణ ప్రసాద్ (16) తండ్రి మహేష్ , కులం ఎస్సీ మాదిగ ఇద్దరిదీ టక్కరి ఇవ్వగా శ్రీపతి కృష్ణప్రసాద్ కు బలమైన గాయాలు కాగా కందుల అర్జున్ జనగామ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో చనిపోయినాడ న్నారు. జరిగిన సంఘటన పై పోలీసులు కేసు దర్యాప్తు చేసుకొని విచారణ చేపట్టామని వెల్లడించారు.



కందుల అర్జున్ (ఫైల్)



పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

## చిన్నరామన్‌చర్లలో మహిళ ఆత్మహత్య

బచ్చన్నపేట, అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ): జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం చిన్నరామన్‌చర్ల గ్రామంలో మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. పోలీసులు బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం .. చిన్నరామన్‌చర్ల గ్రామానికి చెందిన వివాహిత కొత్తపల్లి రమ్య(30) భర్త బాలరాజు భువనగిరి యాదాద్రి జిల్లా పారుపల్లి గ్రామానికి చెందినవారన్నారు. భర్త తాగుడుకు బానిసై మృతురాలితో రోజు గొడవపడేవాడని శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో కుటుంబ కలహాలతో ఉరివేసుకొని చనిపోయినదన్నారు. మృతురాలి మరణం అనుమా నాస్పదంగా ఉందని మృతురాలు తల్లిదండ్రులు, ఆమెతరపు బంధువులు అత్తమామలు భర్త ఈహత్య చేసినాడు అని ఆరోపిస్తున్నారు. మృతురాలు తల్లిదం డ్రులు, బంధువులు వచ్చి మృతురాలి అత్తమామ లైన కొత్తపల్లి ఐలయ్య, కొత్తపల్లి పద్మలను కొట్టినారు. మృతురాలి బంధువులు మృతురాలి మామ పై ఉన్న రెండెకరాల ఆస్తి భూమిని పిల్లలపై రాసి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అప్పటివరకు ఉరితాడు నుంచి దించనివ్వమని అంటున్నారు. జనగామ ఏసిపి, బచ్చన్నపేట ఎస్ఐ మృతదేహాన్ని పరిశీలించి వెళ్ళినారు. కేసు దర్యాప్తు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.



మృతిచెందిన రమ్య

# క్రైం న్యూస్

## ఇంటి మీదికి వెళ్లి దాడి చేసిన వ్యక్తిపై కేసు

భూపాలపల్లి, అక్టోబర్ 3( ఆంధ్రప్రభ) : మండలంలోని గొర్లవీడు గ్రామానికి చెందిన మందల రాజిరెడ్డి అనే వ్యక్తి ఇంటికి గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో భూపాల్ లక్ష్మయ్య అనే వ్యక్తి వెళ్లి పటేలా పటేలా అని పిలవడంతో అతను బయటికి రావడంతో తన చేతిలో ఉన్న కర్రతో ఆ కారణంగా తనపై దాడి చేయడంతో రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్ష్మయ్యపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ తెలిపారు.

**- చేపల కోసం వెళ్లి ఈత రాక చెరువులో పడి వ్యక్తి మృతి**

మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన నల్లబోతుల అంజన్న(34) అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా మస్థిమితం లేకుండా అటు ఇటు తిరుగుతూ ఉండేవాడడని ఈ క్రమంలో గత మంగళవారం ఉదయం చాపలు పట్టడానికి ఇంటి నుండి వెళ్లి మరల ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని తమ్ముడు సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు. విచారణలో భాగంగా ఆ వ్యక్తి మృతదేహం గురువారం భీమ్ ఘనపూర్ చెరువులో తేలియాడడంతో అతని బంధువులను పిలిపించి బాడీనిపై ఐడెంటిఫై చేయించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

దామెర, అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ) : రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి చెందిన సంఘటన దుర్గం పేటలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం దామెర మండల పరిధిలోని దుర్గంపేట జాతీయ రహదారిపై దామెర గ్రామానికి చెందిన వేల్పుల రాజ్ కుమార్ కాజీపేట మండలం తరాల పళ్ళికి చెందిన ఆరూరి అశోక్ కలిసి ద్విచక్ర వాహనంపై దుర్గంపేటకు వెళుచుండగా ఊరుగొండ గ్రామానికి చెందిన తక్కల్ల చరణ్ తన ద్విచక్ర వాహనంపై వరంగల్ కు వెళ్తూ ఎదురుగా వస్తున్న వారిని ఢీకొట్టాడు. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలు కాగా 108ద్వారా క్షత గాత్రులను ఎంజీఎంకి తరలించారు. చికిత్స పొందుతూ ఆరురి అశోక్ మృతి చెందాడు. ఆత్మకూరు ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## రేబిస్ వ్యాధితో వ్యక్తి మృతి

చెన్నారావుపేట,అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ): మండలకేంద్ర పరిధిలోని ఈర్యా తండాకు చెం దిన గుగులోతు రాజుకుమార్ (23) రేబిస్ వ్యాధితో శుక్రవారం మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన గుగులోత్ వనిత-భద్రు దంపతుల పెద్ద కుమారుడు రాజుకుమార్ కి ఆరు నెలల క్రితం కుక్క కరిచింది. కుక్క కాటుకు గురైన రాజుకి రేబిస్ వ్యాధిపై అవగాహన లేక ఎలాంటి చికిత్స తీసుకోలేదు. దీంతో కొద్దిరోజుల నుండి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. తల్లిదండ్రులు రెండు రోజుల క్రితం రాజుకుమార్‌ని హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు భద్రు కుమారుడు రాజు మృతి సమాచారం తెలుసుకున్న ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గొడిశాల మల్లయ్య తండాకు చేరుకుని మృతుని పార్థివదేహానికి పూ లమాల వేసి నివాళులర్పించారు.

## రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

కరీమాబాద్,అక్టోబర్ 3 (ఆంధ్రప్రభ) : రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ జిఆర్పి స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జి ఆర్ పి సి ఐ టి సురేందర్ కథనం ప్రకారం మృతుడు దాసరి అజిత్ కుమార్(,30) వృత్తి-కాంట్రాక్ట్ వర్కర్ జైల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ చర్లపల్లి, స్వగ్రామం మరి మిట్ట విలేజ్ గూడూరు మండలం మహబూబాబాద్ జిల్లా.మృతుడు తనకు గల అనారోగ్య,వ్యక్తిగత సమస్యల వల్ల జీవితం పై విరక్తి చెంది కిలోమీటర్ నెంబర్. 377/48 - 50 డౌన్ లైన్ వరంగల్ చింతలపల్లి రైల్వే స్టేషన్ల మధ్య అబ్బనీ కుంట మైసమ్మ దేవాలయం సమీపాన గల రైల్వే ట్రాక్‌పై డౌన్ లైన్‌పై వెళ్ళు గుర్తుతెలియని రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నారని సీఐ తెలిపారు..శవ పరీక్ష అనంతరం మృతదేహాన్ని మృతుని భార్య దాసరి నవ్యకు అప్పగించడం జరిగిందని తెలిపారూ.మృతునికి ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు. దర్యాప్తు అధికారి పి రాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన ఋణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై ఋణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు ఋణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు ఋణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. ఋణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 14-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942516782 | జన్నపురెడ్డి ఎస్ రెడ్డి |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్